క్లుప్తంగా

బీజేపీలో పలువురి చేరిక



కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ నాయకులు

మునగాల : మండలంలోని కలకోవకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మండవ చినసైదులు, నేలమర్రికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చిలక మర్రి గోవిందాచారిల ఆధ్వర్యంలో పలువురు బుధవారం నల్లగొండలో జరిగిన విజయ సంకల్ప మహా సమ్మేళనంలో జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, నల్లగొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, తెలంగాణ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వరరెడ్డిల సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అంబళ్ల నరేష్, మండల యువ మోర్చా అధ్యక్షుడు పనస కోటి, మండల ప్రధాన కార్యదర్శి రెణబోతు శ్రీనివాసరెడ్డి, మండల నాయకుడు బెల్లంకొండ మధు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మైలార్‌శెట్టి నాగేశ్వరరావు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దాసరి మధు, కొంపెల్లి ప్రశాంత్, బెల్లంకొండ నాగరాజు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న జోగయ్య ఫౌండేషన్ సభ్యులు, నాయకులు

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన షేక్ సలీం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మృతుని కుటుంబానికి కటికం జోగయ్య ఫౌండేషన్ తరఫున ఆ ఫౌండేషన్ సభ్యుడు కటిక వేణు రూ.3 వేలు ఆర్థికసాయం, 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి కోడి మల్లయ్య రూ. వెయ్యి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడి మల్లయ్య, సత్యనారాయణరెడ్డి, ఆవుల నాగయ్య, అల్లుబెల్లి దేవిరెడ్డి, పోలంపల్లి సైదులు, చామకూరి గురుస్వామి, సుధాకర్, ప్రభాకర్, వెంకన్న, ప్రశాంత్, లింగస్వామి, అనంతు నవీన్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్డేట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ఆధార్ అప్డేట్ సేవలను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ రవీందర్‌నాయక్

నేరేడుచర్ల : ఆధార్ అప్‌డేట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్ అన్నారు. బుధవారం నేరేడుచర్లలోని పోస్టాఫీస్‌లో ఆధార్ అప్డేట్ సేవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలకు, ఇతర సేవలకు ఆధార్ తప్పనిసరి అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టాఫీస్ అధికారులు వీరారెడ్డి, దయాకర్, ఆధార్ సెంటర్ నిర్వాహకులు సురేష్, సిబ్బంది ఉన్నారు.

ఉపాధి హామీ కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ



ఉపాధి హామీ కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న అధికారులు

గరిడేపల్లి : ఉపాధి హామీ పని ప్రదేశాల్లో టెంట్, తాగు నీరు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్ కవిత అన్నారు. బుధవారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో ఉపాధి కూలీలకు ఆమె ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, తాగునీరు అందించి మాట్లాడారు. కూలీలు ఎక్కువ సంఖ్యలో ఉపాధి పనులకు వచ్చేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వనజ, ఎంపీఓ మౌలానా, ఏపీఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువులు నింపాలి

నడిగూడెం : సాగర్ నీటితో చెరువులు నింపాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అల్వాల రామారావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన రామాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాగర్ నీటిని విడుదల చేసి ఖమ్మం జిల్లా పాలేరు జలాశయానికి పంపడం సబబు కాదన్నారు. తూములు తెరిస్తే కేసులు పెడతామని అధికారులు అనడం సమంజసం కాదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి సాగర్ నీటిని విడుదల చేసి, చెరువులు నింపాలని కోరారు.

రెగ్యులరైజేషన్ కోసం ఎదురుచూపు

- తాత్కాలిక వేతనంతో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది
- ప్రభుత్వాలు మారినా తమను పట్టించుకోవడం లేదని ఆవేదన
- చాలీచాలని జీతంతో కుటుంబాలను నెట్టుకొస్తూ ఇబ్బందులు



వరదాపురం గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

మఠంపల్లి : గ్రామ పంచాయతీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయడంపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. మూడు దశాబ్దాలకు పైగా తాత్కాలిక వేతనంతో పనిచేస్తున్న సిబ్బంది సర్వీసులను రెగ్యులరైజ్ చేయడంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా తాత్సారం చేస్తున్నాయని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే మఠంపల్లి మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో సుమారు 100 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఇక హుజూర్‌నగర్ డివిజన్ పరిధిలో సుమారు 1000 మంది పని చేస్తున్నారు. వీరు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం ఎంతో శ్రమిస్తున్నారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధిలైట్లు, చెత్త డంపింగ్, ఇంటి పన్నుల వసూళ్లు, పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. గ్రామాల్లో బ్లీచింగ్, కుక్కల, దోమల, పందుల బెడద నివారణకు చర్యలు మొదలుకొని అనాథ శవాలకు దహన సంస్కారాలు సైతం చేస్తున్నారు. ఇలా గ్రామంలో ఎలాంటి పనినైనా భుజాన వేసుకుని మల్టీపర్పస్ వర్కర్లుగా తక్కువ వేతనంతో గ్రామానికి ఎంతో సేవ చేస్తున్నారు.

పర్మినెంట్ చేస్తామని చెబుతున్నారు కానీ..

ప్రతిరోజూ తెల్లవారుజామునే సిబ్బంది విధుల్లోకి వచ్చి సాయంత్రం చీకటి పడేవరకు గ్రామంలో పనులు చేస్తున్నారు. ఇక కరోనా వ్యాప్తి సమయంలో పంచాయతీ సిబ్బంది సేవలు మర్చిపోలేనివని చెప్పాలి. అయితే ప్రభుత్వాలు మారినప్పుడల్లా వీరిని పర్మినెంట్ చేస్తామని చెబుతున్నారని కానీ చేయడంలేదని వారు వాపోతున్నారు. రోజురోజుకూ నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరుగుతుండడంతో కుటుంబ గడవడం కష్టంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. కేవలం రూ.9500 వేతనం వస్తుండడంతో ఎలా కుటుంబాన్ని పోషించాలని అంటున్నారు. తమ కష్టాన్ని గుర్తించి తమను పర్మినెంట్ చేసి తగిన వేతనం ఇవ్వాలని సిబ్బంది వేడుకుంటున్నారు.

సర్వీసులను క్రమబద్ధీకరించాలి



"ఏళ్ల తరబడి తాత్కాలిక వేతనంతో పనిచేస్తున్నాం. పంచాయతీ సిబ్బంది సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వాలు మారినప్పుడల్లా చెబుతున్నాయి. కానీ పర్మినెంట్ మాత్రం చేయడం లేదు. ఇప్పటికైనా తమ సర్వీసులకు క్రమబద్ధీకరించాలి.

– ఇంటి రవి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు, పెదవీడు

ప్రతిపాదనలు పంపాం



"గ్రామ పంచాయతీల్లో అనేక ఏళ్లుగా పని చేస్తున్న సిబ్బంది వివరాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. ప్రస్తుతం సిబ్బంది సర్వీసులు రెగ్యులరైజ్ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

– మామిడి జానకిరాములు, ఎంపీడీఓ, మఠంపల్లి

వైభవోపేతం.. నృసింహుని నిత్యకల్యాణం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని బుధవారం అర్చకులు వేదమంత్రాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, నిత్యహోమం పూర్తిగావించి శ్రీస్వామి అమ్మవార్లను నూతన పట్టు వస్త్రాలతో వధూవరులుగా అందంగా ముస్తాబు చేసి ఎదుర్కోళ్ల మహోత్స సంవాదం రసవత్తరంగా రక్తిగట్టించారు. కల్యాణ తంతులో భాగంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాభంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణను నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, పద్మనాభాచార్యులు, నారాయణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఫణిభూషణ మంగాచార్యులు, ఆంజనేయాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

సాగర్ నీటిని వృథా చేయొద్దు



ఈశ్వరమాదారం తూమును పరిశీలిస్తున్న తహసీల్దార్ హేమామాలిని, తదితరులు

నడిగూడెం : ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్‌కు విడుదల చేసిన సాగర్ నీటిని మండలంలోని తూముల ద్వారా వృథా చేయవద్దని తహసీల్దార్ హేమామాలిని కోరారు. బుధవారం నడిగూడెం మండల పరిధిలోని కాగితరామచంద్రాపురం వద్ద ఈశ్వరమాదారం మేజరు కాల్వ తూమును ఆమె పరిశీలించి మాట్లాడారు. తాగు నీటి అవసరాలకు సాగర్ నీటిని విడుదల చేశారని, రామాపురం, చాకిరాల, సిరిపురం, కాగితరామచంద్రాపురం గ్రామాల వద్ద ఉన్న తూముల వద్ద ప్రత్యేక భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా అక్రమంగా తూములు తొలగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట ఎంపీడీఓ ఎస్.డి.ఇమామ్, ఎస్‌ఐ జి.అజయ్‌కుమార్, ఆర్‌ఐ గోపాలకృష్ణ, ఎంపీఓ దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, నీటి పారుదల శాఖ సిబ్బంది ఉన్నారు.

పోస్టుమాస్టర్ నుంచి స్టేషన్ మాస్టర్‌గా..

- రైల్వే స్టేషన్ మాస్టర్ ఉద్యోగం సాధించిన నాగరాజునాయక్



నాగరాజునాయక్

మఠంపల్లి : మండలంలోని కాల్వపల్లితండాలో గిరిజన కుటుంబీకులు బానోతు భిక్షం, చావలి(ఆమలి)ల కుమారుడు బానోతు నాగరాజు పోస్టు మాస్టర్‌గా పనిచేస్తూ రైల్వే స్టేషన్ మాస్టర్‌గా ఎంపికయ్యాడు. నాగరాజునాయక్‌ది పేద కుటుంబం. చిన్నతనం నుంచే కష్టపడి చదివి బీటెక్ పూర్తిచేశాడు. అనంతరం పోస్టుమాస్టర్‌గా ఉద్యోగం సాధించి కోదాడ మండలం రామలక్ష్మీపురంలో పనిచేస్తున్నాడు. కాగా, గత ఏడాది నాగరాజునాయక్ ఆర్‌ఆర్‌బీ పరీక్ష రాశారు. దీంతో బుధవారం వచ్చిన ఫలితాల్లో రైల్వేస్టేషన్ మాస్టర్‌గా ఎంపికయ్యాడు. మారుమూల గిరిజనతండా నుంచి పేద విద్యార్థి రైల్వేలో మంచి ఉద్యోగం సాధించడంతో ఆ గ్రామ ఎంపీటీసీ బానోతు లక్ష్మీభరత్ నాయక్, కుటుంబసభ్యులు, బంధువులు, తండావాసులు హర్షం వ్యక్తం చేశారు.

కనుల పండువగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



విగ్రహాలకు అభిషేకం చేస్తున్న పురోహితులు



హోమం నిర్వహిస్తున్న భక్తులు

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకములు, మహా సంప్రోక్షణ, సామూహిక లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అదేవిధంగా ప్రభూత బలి సుదర్శన హోమం, వాస్తు నవగ్రహ రుద్ర హోమములు సాయంత్రం జ్యోతిర్లింగార్చన ధాన్య ఫల పుష్ప రస దివాసములు వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పురోహితులు రాయప్రోలు శ్రీరామయ్యశర్మ, రాజశేఖర్‌శర్మ నేతృత్వంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



కోదాడలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, కేంద్ర బలగాలు

కోదాడరూరల్ : ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని కోదాడ పట్టణ సీఐ రాము అన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా బుధవారం కోదాడ పట్టణంలో స్థానిక పోలీసులు కేంద్ర బలగాలైన సీఐఎస్ఎఫ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పోలీస్, కేంద్ర బలగాల సిబ్బందికి ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్‌ఐ రంజిత్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న చందా చంద్రయ్య

మునగాల : ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని రైతు సంఘం మండల అధ్యక్షుడు చందా చంద్రయ్య కోరారు. బుధవారం మునగాల మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భూగర్భ జలాలు అడుగంటడంతో ఇప్పటికే గ్రామాల్లో తాగునీరు దొరకక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ ఆయకట్టు ప్రాంతమైన మునగాలలోని చెరువులు, కుంటలు నింపకుండా నిర్బంధంగా పాలేరు రిజర్వాయర్‌కు తరలించడం సబబు కాదన్నారు. జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తక్షణమే జోక్యం చేసుకుని ఎత్తిపోతల పథకాల ద్వారా చెరువులు, కుంటలు నింపాలని అధికారులకు ఆదేశాలు జారీచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి డి.స్టాలిన్‌రెడ్డి, మండల కమిటీ నాయకులు బోళ్ల కృష్ణారెడ్డి, సుంకర పిచ్చయ్య, వీరబోయిన వెంకన్న, మండవ వెంకటాద్రి, బచ్చలకూరి స్వరాజ్యం, బట్టు నాగయ్య, మామిడి గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ అమలు చేస్తామనే పార్టీకే మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు హసేన్

హుజూర్‌నగర్ : ప్రైవేటు రంగ సంస్థలలో రిజర్వేషన్ అమలు చేస్తామని మేనిఫెస్టోలో చేర్చే పార్టీలకే దళితులు మద్దతు ఇవ్వాలని మాల మహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు హసేన్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారికి ప్రైవేటు రంగ సంస్థలో రిజర్వేషన్ అమలు చేస్తానని కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం, బీఎస్పీ పార్టీలు తమ తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. గత పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని ఆయన ఆరోపించారు. ప్రైవేటు రంగానికి ఊతం ఇచ్చి బడా పెట్టుబడిదారులకు ప్రభుత్వ ఆస్తులను అమ్మి దేశాన్ని అధోగతి పాలు చేసారని ఆయన విమర్శించారు. రాయపూర్‌లో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ ప్లీనరీలో చేసిన తీర్మానానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర, జిల్లా నాయకులు శ్రీనివాసరావు, బెంజిమన్, భిక్షం, రాములు, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని 13 వార్డులో డి.మహేష్ అనారోగ్యంతో బాధపతున్నాడు. దీంతో అతని కుటుంబం గడవడం కష్టంగా మారింది. బుధవారం కౌన్సిలర్ తేజావత్ రాజానాయక్ మహేష్ కుటుంబసభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఎండీ బాబా, దేవదాసు, షబ్బీర్, చుక్కయ్య, నల్లయ్య, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం

- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మునగాల : రామిరెడ్డి సంతాప సభలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



కోదాడ : మంత్రికి వినతిపత్రం ఇస్తున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు

కోదాడ : గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన జర్నలిస్టులందరికీ తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం కోదాడకు చెందిన ఐజేయూ జర్నలిస్టులు హుజూర్‌నగర్‌లోని మంత్రి నివాసంలో కలిసి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కోదాడలో జర్నలిస్టులకు తానే ఇళ్ల స్థలాలు ఇప్పించానని, మిగిలిన వారికి కూడా తానే ఇళ్ల స్థలాలను ఇప్పిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి, జర్నలిస్టులపై దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్షుడు బాదె రాము, జర్నలిస్టులు జయవరపు నరేందర్, అలుగూరి హరినాథ్, దాచేపల్లి సతీష్, శంషుద్దీన్, లంకెల దశరథరెడ్డి, జూలూరి వీరభద్రం, మేకపోతుల వెంకటేశ్వర్లు, కోట రాంబాబు, ఆవుల మల్లికార్జున్, లావుడి రమేష్, చారుగండ్ల అజయ్, పగడాల వాసు, చలిగంటి దామోదర్, పల్లపు శ్రీనివాస్, గంధం రాము, వెలిశాల శ్రీనివాస్, సలిగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పల్లె రామిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

మునగాల : మండలంలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె రామిరెడ్డి (75) మృతి పార్టీకి తీరని లోటని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందిన రామిరెడ్డి సంతాప సభ బుధవారం నారాయణగూడెంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతంగి బసవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామిరెడ్డి చిత్రపటానికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామిరెడ్డి గత ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి మండలంలో కాంగ్రెస్ పార్టీ పురోభివృద్ధికి ఎంతగానో కృషిచేశాడని కొనియాడారు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మావతి గెలుపు కోసం రామిరెడ్డి అహర్నిశలు శ్రమించాడన్నారు. రామిరెడ్డి ఆశయసాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, ఎలక నరేందర్‌రెడ్డి, పందిరి నాగిరెడ్డి, మండల పార్టీ నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఉప్పుల జానకిరెడ్డి, భీమపంగు శంకర్, వేనేపల్లి వీరబాబు, కాలె సామియేలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సారెడ్డి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి నిధులివ్వాలని వినతి

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో దళితుల శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని బుధవారం హుజూర్‌నగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆ గ్రామ దళితులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఊట్కూర్ భార్గవ్‌సైదులు, నాయకులు మురళి, వేణు, ఏసు, సైదులు, రామకృష్ణ, మట్టయ్య, జీవన్, రాజేష్, రాము, అఖిల్, సైదులు, శ్రీను, కృష్ణ తదితరులు ఉన్నారు.

తాగునీటి కోసం విడుదల చేశారు

- కలెక్టర్ వెంకటరావు



దాసారం గ్రామంలో సాగర్ ఎడమకాల్వలో నీటిని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటరావు

నేరేడుచర్ల : నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి, ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్లను నింపేందుకు విడుదల చేసిన నీటిని తాగడానికి మాత్రమే వాడాలని కలెక్టర్ వెంకటరావు అన్నారు. బుధవారం నేరేడుచర్ల మండలం దాసారం గ్రామం వద్ద ఎడమ కాల్వ నీటిని పరిశీలించి మాట్లాడారు. సాగర్ రిజర్వాయర్‌లో నీటి కొరత ఉన్నందున నీటిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. పాలేరు రిజర్వాయర్‌లో నీటిని నింపడం వల్ల సూర్యాపేట నియోజకవర్గంలో కొన్ని గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఆయన వెంట జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఇరిగేషన్ డీఈ అమరేందర్‌రెడ్డి, హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, నేరేడుచర్ల తహసీల్దార్ సైదులు తదితరులున్నారు.

నిర్బంధంగా సాగర్ నీటి తరలింపు సబబు కాదు

మునగాల : సాగర్ ఎడమ కాలువ ద్వారా తాగు నీటిని నిర్బంధంగా సూర్యాపేట జిల్లా మీదుగా ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్‌కు తరలించడం సబబు కాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అన్నారు. బుధవారం మునగాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో సాగర్ ఆయకట్టుపై ఆధారపడిన గ్రామాల్లో సాగర్ నీటితో చెరువులు, కుంటలు నింపకుండా తరలించడం వెనుక రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుట్ర ఉందని ఆరోపించారు. సాగునీరు అందక పంటలు ఎండిపోయి, తాగేందుకు నీరు దొరకక గ్రామాల్లో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గ ప్రాంతాలకు సాగర్ నీరు ఇవ్వకుండా నిర్బంధంగా పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి పాలేరుకు తరలించడం సరియైన పద్ధతి కాదని విమర్శించారు. నీటి పంపిణీలో సమన్యాయం పాటించాల్సిన ఎన్‌ఎస్పీ అధికారులు పక్షపాతంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికే సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా తీవ్రమైన మంచినీటి ఎద్దడి నెలకొన్నదని, జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జోక్యం చేసుకొని రెండు కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలోని చెరువులు, కుంటలను సాగర్‌నీటితో నింపే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

ఉపాధి హామీ పనులు కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ జానకిరాములు

మఠంపల్లి : జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీకి తప్పనిసరిగా ఉపాధి హామీ పనులు కల్పించాలని ఎంపీడీఓ ఎం.జానకిరాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కూలీల ఫొటోలు, హాజరు, పనుల వివరాలను మేట్లు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సాంకేతిక సమస్యలు ఏర్పడితే మేట్లు వెంటనే ఈసీ, టీఏలకు సమాచారం ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పని ప్రదేశాల్లో పనికి ముందు, పని తరువాత ఫొటోలు తీయాలని, ఎంబీ రికార్డు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనుల కల్పనలో మండలాన్ని ముందుస్థానంలో నిలపాలన్నారు. సమావేశంలో ఏపీఓ ఉమాదేవి, ఈసీ సందీప్, టీఏలు నరసింహ, బుంగయ్య, ఎఫ్‌ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలను పదిన్నర లోపే ఇంటికి పంపాలి



ఎంపీడీఓతో మాట్లాడుతున్న సామాజిక కార్యకర్త సైదులు

మునగాల : ఎండలు అధికంగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలను పదిన్నర గంటల లోపే ఇంటికి పంపించాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు, రైతు సంఘం నాయకులు దేవరం శ్రీనివాసరెడ్డి అధికారులను కోరారు. బుధవారం మండల కేంద్రం శివారులో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పని ప్రదేశానికి స్థానిక ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులను వారు తీసుకువెళ్లి పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిచేస్తున్న చోట సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. కొన్ని గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు మధ్యాహ్నం 12గంటల వరకు పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఎండ తీవ్రతతో వృద్ధులు, మహిళలు, వికలాంగులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

టీఏ నాగార్జునకు నివాళి

మఠంపల్లి : మహబూబ్‌నగర్ జిల్లా కొత్తగూడెం మండలంలో ఉపాధి హామీ పథకం టీఏ (టెక్నికల్ అసిస్టెంట్) నాగార్జున గుండెపోటుతో మృతి చెందాడు. బుధవారం మఠంపల్లిలోని ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో నాగార్జున చిత్రపటానికి సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధి హామీ సిబ్బంది మాట్లాడుతూ పని ఒత్తిడితోనే నాగార్జున మృతి చెందాడని, ప్రభుత్వం ఉపాధి హామీ సిబ్బందిపై పని ఒత్తిడి తగ్గించాలని, నాగార్జున కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. నివాళులర్పించిన వారిలో ఎంపీడీఓ జానకిరాములు, ఏపీఓ ఉమాదేవి, టీఏలు, ఎఫ్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.



నాగార్జున చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, ఏపీఓ, సిబ్బంది

రికార్డులు స్వాధీనం

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలోని మధుబాబు ఆస్పత్రిని గత నెల ఫిబ్రవరి 22న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఆస్పత్రిలో తనిఖీ చేసిన అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి, పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. వాటిని పరిశీలించిన అధికారులు, ఆస్పత్రి ఎంటీపీ సర్టిఫికెట్, ల్యాబ్ అనుమతులు రద్దు చేసినట్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం బుధవారం తెలిపారు.

చెక్‌పోస్టు వద్ద నగదు పట్టివేత

మద్దిరాల : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు గ్రామమైన మద్దిరాల మండల పరిధిలోని కుంటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో తుంగతుర్తి మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మట్టిపల్లి నాగయ్య వరంగల్ నుంచి కొత్తగూడెం గ్రామానికి బొలెరో వాహనంలో వస్తుండగా అతని వాహనంలో తనిఖీ చేయగా రూ.1,50,000ల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ మధునాయుడు విలేకరులకు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎఫ్‌ఎస్‌టీ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.